సింహం సింగిల్‌గా వస్తుంది
పందులే గుంపులుగా వస్తున్నాయి
తెలంగాణ వ్యతిరేకులు ఒక్కటయిర్రు
పచ్చగున్న తెలంగాణపై కుట్రలు చేస్తుర్రు

కాంగ్రెస్‌ను తరిమికొడదాం
బీజేపీ కుట్రలను తిప్పికొడదాం
బీఆర్‌ఎస్‌కు విజయాన్ని కట్టబెడదాం
-చిటుకుల మైసారెడ్డి

**91827 77222**
హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

• ఎంత గోసపడ్డది...




మూడు పంటలు పండాల్సిన మాగాణి నేలల మధ్య పదిలంగా పరుచుకున్న ఆ ఊరు పచ్చదనానికి మాత్రం ఆమడదూరంలో ఉండేది. వానొస్తే తప్ప, నీటి చుక్క జాడలేదక్కడ. చేతుల్లో చేవ ఉన్నా కావలసినంత పంట పండించుకోలేని అక్కడ ప్రజల దుర్భర పరిస్థితికి నిలువుటద్దమీ చిత్రం. తెలంగాణ ఏర్పడక ముందు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే)గ్రామ దుస్థితి ఇది. పండని నేలలు, ఎండిన చెట్ల మధ్య ఒకప్పటి తెలంగాణ పల్లెకు అసలైన ఉదాహరణలా కనిపిస్తున్నది.

• ఇట్ల పచ్చబడ్డది...



బతుకు బాగుండాలంటే... ముందు ఊరు పచ్చబడాలన్న సిసలైన నమ్మకం స్వరాష్ట్ర సాధకుడు కేసీఆర్‌ది. అందుకే, పల్లెకు నీళ్లు తేవడమే పరమావధిగా పెట్టుకున్నారు. గ్రామాల సమగ్ర, సుస్థిరాభివృద్దే ప్రభుత్వ ధ్యేయంగా మలుచుకున్నారు. ఆయన ఆదర్శాలకు సాక్ష్యంగా అసలైన ఆదర్శగ్రామంగా ఇప్పుడు ముక్రా (కే) కళకళలాడుతున్నది. చుట్టూ పచ్చటి పంట పొలాలు, హరితహారపు సోయగాలు, పల్లె ప్రకృతి వనం అందాలు... ఇప్పుడా ఊరిని సిరిసంపదల గ్రామంగా తీర్చిదిద్దాయి.



## ఊపు లేదు గీపు లేదు!

'ఏమోయ్ హస్తం .. అధికారంలోకి వచ్చేస్తున్నాం .. మంచి ఊపు మీద ఉన్నాం అని ఎగిరేవాడివి . ఒక్క సారిగా అలా డీలా పడిపోయావ్ ... ఊపు తగ్గిందా ? గాలి పోయిందా?'

'కర్ణాటక మా కొంప ముంచేటట్టుగా ఉంది. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కూడా కాలేదు. ఒక వైపు విద్యుత్ సంక్షోభంతో రైతులు రోడ్డు మీదికొస్తుంటే... మరోవైపు అసంతృప్తి గ్రూపుల హడావుడి. ఇవన్నీ చూస్తుంటే తెలంగాణ ఎన్నికల పోలింగ్ నాటికి కర్ణాటకలో అసలు ప్రభుత్వం ఉంటుందా? ఊడుతుందా? అనిపిస్తున్నది.'

'ఏదో ఇక్కడ మీరు గెలిచేట్టు, కర్ణాటక వల్లనే దెబ్బ అన్నట్టు... మీరూ... మీ ఏడుపు?'

'మీడియా లో వార్తలు చూడలేదా ? కర్ణాటకకు ముందు మేం ఎంత ఊపు మీద ఉండేవాళ్ళం ...'

'ఎంత ఊపు మీద ఉండేవాళ్లేమిటీ? 2018 మహాకూటమి ఊపుతో పోలిస్తే, హస్తం ఊపు పాతిక శాతం కూడా లేదు...'

'ఔను బాగా గుర్తు చేశావ్... 2018 మహాకూటమి ఊపులో మంత్రి పదవులు కూడా పంచుకున్నారు. ఆ ఊపును చూసి కూటమి గెలుపుపై చాలా మంది పందెం కాసి చావు దెబ్బ తిన్నారు.

'చిరంజీవి ప్రజారాజ్యం ఊపు గుర్తుందా? దానితో పోలిస్తే హస్తం ఊపు ఎంత?'

'బాగా గుర్తు చేశావ్... అప్పుడు దమ్మున్న మీడియా 90 శాతం మహిళలు, యువత ప్రజారాజ్యం వైపే అని మమ్మల్నే కాదు చిరంజీవిని కూడా బోల్తా కొట్టించింది. ఆ ఊపుతో పోలిస్తే కాంగ్రెస్ ఊపు సగం కూడా లేదనుకో'

'ఏడాది క్రితం నాటి బీజేపీ ఊపు గుర్తుందా?'

'ఎందుకు లేదు. బండన్న ప్రమాణ స్వీకారమే మిగిలింది అనుకున్నారు.

'షర్మిల పార్టీ పెట్టి నేనే సీఎంను అని హడావుడి చేసి మీడియాలో కొంత ఊపు పుట్టించారు తెలుసు కదా?'

'తెలుసు .. కొంప దీసి షర్మిల పార్టీ ఊపు ఎంతో మా హస్తం ఊపు అంతే అంటావా?'షర్మిల పార్టీ కన్నా హస్తం ఊపు కొంచెం ఎక్కువే. షర్మిల పార్టీ, హస్తం పార్టీ రెండు ఊపులు ఏకమయ్యాయి. అంతకు మించి దుర్భిణిలో కనిపించే సీన్ లేదు. మొత్తానికి హస్తానికి ఊపు లేదు గీపు లేదన్న మాట


■ మురళి

# మునుగోడు వినలే

## రాజగోపాల్ చేసింది రవ్వంత.. కూసుకుంట్ల అభివృద్ధి కొండంత

కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఏలుబడిలో మునుగోడు నియోజకవర్గం తీవ్ర అన్యాయానికి గురయ్యింది. హైదరాబాద్‌కు దగ్గరగా ఉన్న ఈ నియోజక వర్గం అభివృద్ధికి దూరంగా ఉండిపోయింది. ఫ్లోరైడ్ బారిన పడి ఇక్కడి ప్రజల నడుములు వంగిపోతున్నా.. ఆనాడు ఏ ఒక్క నాయకుడూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగారు కానీ.. మునుగోడు ప్రజలను మాత్రం నిలువునా ముంచేశారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మునుగోడును అన్నిరంగాల్లో ముందుకు తీసుకుపోతున్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న ఆరేండ్లలోనే అరవై ఏండ్ల అభివృద్ధి జరిగింది. మంచినీటి ప్లాంటును నిర్మించారు. ఇంటింటికీ శుద్ధ నీటిని సరఫరా చేస్తున్నారు. ఫ్లోరైడ్ పీడ విరగడయ్యింది. లక్షలాది మంది ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కొత్తగా ఒక్క ఫ్లోరైడ్ కేసు కూడా నమోదు కాలేదు.



లింగోటంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి ప్లాంట్

మునుగోడు నియోజకవర్గానికి 2014 కంటే ముందు పదిసార్లు ఎన్నికలు జరిగాయి. ఐదుసార్లు కాంగ్రెస్, ఐదుసార్లు కమ్యూనిస్టులు విజయం సాధించారు. వీళ్ల హయాంలో మునుగోడు అనేక సమస్యలకు కేంద్రంగా ఉండేది. భూగర్భ జలాలు అడుగంటిన ఈ నియోజకవర్గం ప్రపంచంలో అత్యంత ఎక్కువ ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతంగా మిగిలిపోయింది. లక్షలాది మంది ప్రజలు ఫ్లోరైడ్ పీడితులుగా మారిపోయారు. కాళ్లు, నడుములు వంకరపోయి, పండ్లు గారలు పట్టి దివ్యాంగులుగా మారారు. సాగునీరు లేక, వర్షాలు పడక, పంటలు పండక భూములన్నీ పడావు పడ్డాయి. ప్రతి గ్రామం నుంచి హైదరాబాద్, ముంబయికి జనం వలస పోయారు ప్రధాన రహదారులన్నీ సింగిల్ రోడ్లుగానే ఉండేవి. అంతర్గత రహదారుల గురించి పట్టించుకున్న నాథుడు లేడు. చేనేత కార్మికులను ఆదుకునేవారు, ప్రోత్సహించేవారు లేక ఆత్మహత్యలు, ఆకలిచావులకు గురయ్యారు. 2014కు ముందు ఇలా అనేక కష్టాలను చూశారు మునుగోడు ప్రజలు.


ఇండస్ట్రియల్ పార్కులో ఫుడ్ పరిశ్రమ

### • ప్రగతి పరుగులు

2014లో మొదటిసారి ఇక్కడి ప్రజలు కాంగ్రెస్, కమ్యూనిస్టులను పక్కనపెట్టి బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించారు. దీంతో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టింది.

**కానీ,** 2018 ఎన్నికల్లో మునుగోడు నుంచి కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజయం సాధించారు. దీంతో మళ్లీ మునుగోడు అభివృద్ధికి బ్రేకులు పడ్డాయి. కూసుకుంట్ల ప్రారంభించిన పనులను కూడా రాజగోపాల్‌రెడ్డి కొనసాగించలేకపోయారు. తమ ప్రభుత్వం లేదని, అభివృద్ధి చేయలేనని చేతులెత్తేశారు. ఇదే సాకును చూపించి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేశారు. రాజగోపాల్‌రెడ్డి చేసిన మోసాన్ని గుర్తించిన మునుగోడు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు. ఏడాది క్రితం మళ్లీ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించారు. దీంతో మునుగోడులో మళ్లీ ప్రగతి పరుగులు తీస్తున్నది. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న ఆరేండ్ల కాలంలోనే రూ.3,945.44కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.



### • పారిశ్రామిక అభివృద్ధి

మునుగోడు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నా గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. కేవలం బల్క్ డ్రగ్ పరిశ్రమలను మాత్రమే ఏర్పాటు చేయించారు. వీటివల్ల మునుగోడు ప్రజల ఆరోగ్యాలు, పర్యావరణానికి నష్టం జరిగింది కానీ ఎలాంటి లాభం జరగలేదు. కేసీఆర్ ప్రభుత్వం నియోజకవర్గంలోని దండుమల్కాపూర్‌లో 500 ఎకరాల్లో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేసింది. పర్యావరణానికి నష్టం జరుగకుండా దీనిని ఏర్పాటుచేసింది. ఇటీవల ఈ పార్కులో ఒకే రోజు 51 పరిశ్రమలను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ పార్కు సమీపంలోనే మరో 100 ఎకరాల్లో టాయ్స్ ఇండస్ట్రీస్ పార్కును కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది.

మిషన్ భగీరథ పథకానికి సీఎం కేసీఆర్ ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. ఈ పనులు పూర్తయి ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందుతున్నది.

రోజుకు 70 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంటును నిర్మించారు. దీంతో ఇప్పుడు కొత్తగా ఒక్క ఫ్లోరైడ్ కేసూ నమోదు కాలేదు.

**₹ 1,480** కోట్లతో చేపట్టిన శివన్నగూడెం రిజర్వాయర్, రూ.495 కోట్లతో చేపట్టిన లక్ష్మణాపురం రిజర్వాయర్ పనులు పూర్తయ్యాయి.

పిల్లాయిపల్లి కాల్వ మరమ్మతులకు రూ.102.9 కోట్లు కేటాయించారు.

**₹ 113** కోట్లతో చేపట్టిన మిషన్ కాకతీయ పనులతో ఈ ప్రాంతంలో భూగర్భ జలాల వృద్ధి గణనీయంగా పెరిగింది.

**₹ 216** కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్డు పనులు చేపట్టారు. సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా చేశారు. వంతెనలు నిర్మించారు.

రూ.151 కోట్లతో గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించారు.

రూ. 3 కోట్లతో మర్రిగూడలో 30 పడకల దవాఖాన, చౌటుప్పల్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలకు రూ.45 కోట్లు కేటాయించారు.

రూ.52.79 కోట్లతో సర్వేల్ గురుకుల పాఠశాలను అభివృద్ధి చేశారు.

**₹52** కోట్లతో 16 సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ పోల్స్, ఇతర విద్యుత్ సామగ్రి పనులు చేపట్టారు.

ద లీడర్..

# పేదింటి బిడ్డలకు పెద్దన్నగా..

### మనసున్న మారాజు మధన్న

అభాగ్యులకు ఆర్థిక సాయం
నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం
సామూహిక వివాహాలు

ఆపదలో ఉన్నవారు అన్నా అంటే.. తానున్నా అని ఆదుకొనే మంచి మనసున్న నాయకుడాయన. తన తల్లి పుట్ట లింగమ్మ పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేశారు. అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆపదలో ఉన్న అభాగ్యులకు ఆర్థికంగా అండగా నిలిచారు. నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చారు. సామూహిక వివాహాలు జరిపించారు. నిరుద్యోగ యువతకు ఫ్రీ కోచింగ్ ఇప్పించారు. అందరికీ అందుబాటులో ఉంటూ మనసున్న మారాజుగా వెలుగొందుతున్నారు.. ఆయనే పుట్ట మధుకర్.

**పుట్ట మధుకర్** రాజకీయాల్లోనే కాదు.. సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటున్నారు. నియోజకవర్గంలో వందలాది మంది పేద బిడ్డల పెండ్లిళ్లను తన సొంత ఖర్చులతో జరిపించారు. పేదింటి బిడ్డలకు పెద్దన్నగా నిలిచారు. రాష్ట్రంలో అత్యధిక సామూహిక వివాహాలు జరిపించిన వ్యక్తిగా చరిత్ర కెక్కారు. తంగెళ్లపల్లి భాగ్యమ్మ, మంథని బక్కమ్మలకు ఇండ్లు నిర్మించి ఇచ్చారు. కరెంటు బిల్లు కట్టుకోలేని పేదల ఇంటి కరెంటు బిల్లులు, ఆర్థిక స్థోమతలేని అనేక మంది నిరుపేద పిల్లల హాస్టల్, స్కూల్ ఫీజులు చెల్లించి ఆప్తుడయ్యారు. నిరుద్యోగులకు ఉచిత జాబ్ మేళాలను నిర్వహించారు. విదేశీ చదువులు భారమైన విద్యార్థినీవిద్యార్థులకు ఆర్థిక సాయాన్ని అందించారు.




పాఠశాల దశలోనే విద్యార్థి నేతగా మధుకర్ రాజకీయ అరంగేట్రం చేశారు. ఎంపీటీసీగా గెలిచి మంథని ఎంపీపీగా సేవలందించారు. జెడ్పీటీసీగాను గెలిచారు. ఆ తర్వాత 2009 అసెంబ్లీ ఎన్నికల్లో తలపడి ఓటమిని చవిచూశారు. రెండోసారి 2014లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఓడించి చరిత్రను సృష్టించి తెలంగాణ తొలి అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2019 నుంచి పెద్దపల్లి జెడ్పీచైర్మన్‌గా కొనసాగుతున్నారు.



### • రాజకీయాల్లో సంచలనం..

పుట్టమధు రాజకీయాల్లో ఒక సంచలనం. సుదీర్ఘ రాజకీయ చరిత్రగల కుటుంబాన్ని ఢీకొట్టి మట్టికరిపించిన నేత. నూనుగు మీసాల వయస్సులోనే రాజకీయ చదరంగంలో పావులు కదుపుతూ అంచెలంచెలుగా ఎదిగిన కెరటం. విద్యార్థినేతగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన మధు మంథని ప్రాంతంలో రాజకీయ ప్రాబల్యమున్న దుద్దిళ్ల కుటుంబాన్ని మట్టికరిపించి చరిత్రను సృష్టించారు. 60 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ కంచుకోటను ఆయన బద్ధలుకొట్టారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా కొనసాగుతున్న మధుకర్ తాజా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.

సామాన్యుల మాట

### • ఇంటి ముందుకే వచ్చింది

**నాపేరు** తాళ్ల స్వాతి. మాది నర్సింహులపేట మండలం కొమ్ములవంచ గ్రామం. నా మొదటి కాన్పు ప్రైవేటు దవాఖానలో అయ్యింది. అప్పుడు 60 వేల దాకా ఖర్చయింది. దీంతో అమ్మానాన్నలు అప్పు చేయాల్సి వచ్చింది. రెండో కాన్పు సమయంలో మొదటి నుంచి ఏఎన్‌ఎంలు నెలనెలా ఇంటికి వచ్చి పరీక్షించారు. ప్రభుత్వ దవాఖానకు తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేసి ఇంటికి పంపేవారు. నొప్పులు వస్తున్నాయి అనగానే అంబులెన్స్ ఇంటి ముందుకే వచ్చింది. నన్ను మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తీసుకువెళ్లారు. కాన్పు కష్టం కావడంతో ఉచితంగా ఆపరేషన్ చేశారు. కొడుకు పుట్టిండు. వెంటనే నాకు కేసీఆర్ కిట్టు కూడా ఇచ్చారు. కేసీఆర్ కిట్ పథకం కింద రూ.12 వేలు నా బ్యాంక్ ఖాతాల వేశారు. మూడు రోజుల తర్వాత అమ్మ ఒడి వాహనంలో నన్ను, నా కొడుకును ఇంటిదగ్గర దించారు. అదే ప్రైవేటు దవాఖానకు వెళ్తే మళ్లీ అరవై వేల రూపాయలు ఖర్చయ్యేది. సీఎం కేసీఆర్ మేనమామగా ఆదుకున్నాడు. ఇంతకన్న ఏం కావాలి.

- తాళ్లస్వాతి, కొమ్ములవంచ, మహబూబాబాద్ జిల్లా

